IndiaFirst
LIFE INSURANCE

**Publication: Namasthe Telangana** **Date: Sunday, 21st December, 2014**

**Edition: Hyderabad**

# విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి వెలికితీసేందుకే 'హ్యాపీ ఇండియా'



విద్యార్థులకు ప్రశ్నిస్తున్న సతీష్‌బాబు, ఆంధ్రాబ్యాంకు డీజీఎం కృష్ణారావు

**వన్‌టౌన్, డిసెంబర్ 20 (టీఎన్ఎస్):** వినూత్న ఆలోచనలతో కూడిన విద్యార్థుల్లో సృజనాత్మక సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ హ్యాపీ ఇండియా అనే కార్యక్రమం ద్వారా విశేష కృషి చేస్తుందని ఇండియా ఫస్ట్ జేనరల్ హెడ్ సతీష్ బాబు అన్నారు. పాతబస్తీలోని ఆర్‌బీ వీధిలోని ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం ఆవరణలో రెండోదశ హ్యాపీ ఇండియా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. దేశ వ్యాప్తంగా పదిహేను నగరాలతో పాటు విజయవాడ నగరంలోను ఈ కార్యక్రమం శని, ఆదివారాలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నలంద, నారాయణ, రవీంద్రభారతి, వియస్ సెయింట్ జోసెఫ్ పాఠశాలల నుంచి ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. నగరంతో పాటు నగర పరిసరాలనుంచి అనేక మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఎంపికయ్యారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను ఈ నెల 22వ తేదీవరకు జరిగే జాతీయ స్థాయిలో 25 ఆలోచనా టీంలను ఎన్నుకుంటామని చెప్పారు. ప్రతి టీంకు 25వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంకు డీజీఎం జీఎస్‌వీ కృష్ణారావు, ఏజీఎంలు ఎస్.ఎస్.ఎస్.రెడ్డి, జీవన్ ప్రకాష్, ఇండియా ఫస్ట్ యూనియన్ హెడ్ ఉమాశంకర్, గ్రూప్ హెడ్ సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.